17
సత్య దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
29 సోమవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

## తెలుగు యువతే పార్టీకి రక్షణ కవచం

### కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి..



ములకలచెరువు, మేజర్‌న్యూస్, ఏప్రిల్ 28: తంబళ్ల పల్లె నియోజకవర్గంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పార్టీకి రక్షణ కవచాలుగా నిలిచి అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మ డి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పిలుపు నిచ్చారు. అనంతరం జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పలు వురు వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకుల సమీక్ష సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం గత ఐదేళ్లుగా వైకాపా పాలనతో నిలువు దోపిడీకి గురైందని నియోజక వర్గంలోని ఆరు మండలాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందకపోగా సహజ వనరులను అడ్డగో లుగా దోచుకున్న ట్లు చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు 7లో

## జగన్ మోహన్ రెడ్డి చెప్పిందే చేస్తాడు

### చంద్రబాబుకు నైతిక విలువలు లేవు
### వైసిపి మేనిఫెస్టో విడుదలపై ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహమ్మద్



మదనపల్లె మేజర్ న్యూస్ : జగన్ మోహన్ రెడ్డి చెప్పిందే చేస్తాడు. చంద్ర బాబుకు నైతిక విలువలు లేవు. ప్రజలను మభ్య పెట్టడమే బాబు నైజం అని మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహమ్మద్ తెలిపారు. మాజీ ఎమ్మె ల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డిలతో కలసి ఆది వారం స్థానిక మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నవరత్నాల వల్ల పేదల జీవితాల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో 12 శాతం ఉన్న పేదరికం జగన్ పాలనలో 3.6శాతం చేరుకుం దని చెప్పారు. మేనిఫెస్టోలో చెప్పనవి కూడా చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు. సాధ్యమైనవి మాత్రమే చెప్పి వంద శాతం అమలు చేసిన వ్యక్తి కూడా జగనే అన్నారు. జగన్మోహన్‌రెడ్డి చెప్పింది చేస్తాడని నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. ఆయనకు అవకాశం ఇస్తే ఇంకా ఎక్కువే చేస్తాడన్నారు. చంద్ర బాబు సిక్స్ గ్యారంటీకి లక్ష యాభై వేల కోట్ల బడ్జెట్ సరిపోదు. ప్రజలను మభ్యపెట్టి ఎలాగైనా అధికారంలోకి రావలన్నదే చంద్రబాబు లక్ష్యం మన్నారు. గతంలో డ్వాక్రా, రైతు రుణమాఫీ వంటి 600 హామీలతో మోసం చేసాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మనుజాకిరణ్ రెడ్డి, ఏపీ ఎండిసి చైర్మన్ షమీం అస్లాం పాల్గొన్నారు.

### కూటమి అభ్యర్థి గెలుపు

## అభివృద్ధికి మలుపు

- పుల్లంపేట మండలంలో జోరుగా కూటమి నాయకుల ప్రచారం
- హాజరైన అగ్ర నాయకులు
- అడుగడుగునా ప్రజల నుండి అనూహ్య స్పందన



పుల్లంపేట, మేజర్ న్యూస్: కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు అని, ఇన్నిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పుల్లంపేట మండలంలో జరిగిన అభివృద్ధి ఏమి టో ప్రతి ఒక్క ఓటరు గుర్తించాలని, అందుకే ఈసారి కూటమి అభ్యర్థిని గెలిపి స్తే తప్పనిసరిగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు. ఆదివారం పుల్లంపేట మండలంలో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. రైల్వే కోడూ రు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, నియోజకవర్గ అబ్జర్వర్ హేమాంబరధరరావు, ముక్కా వరలక్ష్మి పాల్గొని ఉమ్మడి కూటమి జన సేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కొరకు రామసముద్రం పంచాయతీలోని కనక రుద్రమ్మ దేవాలయం దగ్గర పూజలు నిర్వహించి, అనంతరం మాదినేని వారి పల్లి,రామసముద్రం హరిజనవాడ, అరుంధతివాడ, కాపుపల్లి, కొండం పల్లి, కొటాలపల్లి, పి.వి.జి పల్లె, అగ్రహారం, రంపవారి పల్లి భాషా వాండ్లపల్లి, కొమ్మనపల్లి, అరుంధతివాడ, హరిజనవాడ, పల్లెల్లో సుడిగాలి పర్యటన చేస్తూ గ్లాస్ గుర్తుకు ఓటేసి ఎన్.డి.ఏ ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ని, రాజం పేట పార్లమెంటరీ బీజేపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లం పేట మండలం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పాలన చూస్తే ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారు అర్థమవుతుందని, అందుకే అం దరి మద్దతు కూటమి అభ్యర్థులకు అందించి వారికి ఘనవిజయం చేకూర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు లింగుట్ల వెం కటరమణ నాయుడు, పివిజిపల్లి సర్పంచ్ పోలూరు కృష్ణమనాయుడు,



## గెలుపే లక్ష్యంగా వ్యూహం

### వైయస్ వ్యూహనికి.. ప్రతి వ్యూహం
### ప్రచారంలో ముందు వరుసలో బిటెక్ రవి

పులివెందుల టౌన్ మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు మే 13వ తేదీ జర గనున్న నేపథ్యంలో పులివెందుల అసెంబ్లీ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) గెలుపే లక్ష్యంగా వైఎస్ వ్యూహానికి ప్రతి వ్యూహం చేస్తూ ప్రచారంలో ముందు వరుసలలో ఉన్నారు.మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అనే పేరు చాలామందికి తెలియకపోవచ్చు కాని బీటెక్ రవి అంటే నియోజ కవర్గం మొత్తానికి పరిచయమైన పేరు ఈయన సొంతూరు కడప జిల్లా పులివెం దుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామం. బీటెక్ రవి 1992లో కర్ణాటక రాష్ట్రంలో ధార్వాడ్ యూనివర్సిటీ బీటెక్ పూర్తి చేశాడు. బీటెక్ పూర్తి చేసిన ఆయన ప్రజాసేవ కొరకు రాజకీయ బాట పట్టారు. తొలి సారి తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన బీటెక్ రవి 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం టీడీపి నుండి పోటీ చేసి ఓడిపోయాడు. ఎలాగైనా పులివెందులలో తెలుగుదేశం జెండాను ఎగరేయాలని లక్ష్యంతో ఆరోజు మొదలుకొని 2017 లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల వరకు నియోజకవర్గం లోని ప్రతి పల్లెను పట్టణాన్ని సందర్శిస్తూ ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ తన ఉనికిని చాటుకుంటూ వచ్చారు.



2017లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో కడప స్థానిక సంస్థల స్థానం నుండి ఎమ్మెల్సీగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోద రుడు వైయస్ వివేకానంద రెడ్డి మీద ఎమ్మెల్సీగా గెలుపొంది మొట్టమొ దటిసారిగా 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఓటమి 8లో

## వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎంఎల్‌ఏ కొరముట్ల శ్రీనివాసులు పోలోపల్లి పంచాయతీలో ఆదివారం రోజున ఉధృ తంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నాడు జగన్ ప్రవే శపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వచ్చా యని అలా రానివారు ఎవరు ఏ కుటుంబాలు ఉండవని పార్టీలకు అతీతంగా కుల మతాలకు తావు లేకుండా నిజాయితీగా ఇంటి దగ్గరకే సంక్షేమ కార్య క్రమాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందని ఆయన తెలియజేశారు జరిగే సాధారణ ఎలక్షన్ లో నన్ను ఎమ్మెల్యే గాను మిథున్ రెడ్డిని ఎంపీగాను ఓటు వేసి గెలిపించవలసిందిగా ఆయన కోరారు మేము మంచి చేశాం మాకు ఓట్లు వేయండి అని ధైర్యంగా అడగగలిగేది వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్త మాత్రమేనని అలాంటి అవకాశం ఇంకా ఏ పార్టీకి లేదని అంతా గొప్పగా పరిపాలన వ్యవస్థను చక్క దిద్ది వాలంటరీ 7లో

# వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రొద్దుటూరులో వైద్య కళాశాల

## ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వైసీపీ అధికారంలోకి వస్తే ప్రొద్దుటూరు లో వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు వైద్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి మహోన్నతమైనదని, తనకు వైద్యుల పట్ల అపారమైన గౌరవం వుందన్నారు. వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు లో అభివృద్ధి జరగడంతో పాటు, ఇంటింటికి సంక్షేమం అందించామని వివరించారు. తాను వైద్యులకు నష్టం కలిగించకుండా వుండి వుంటే తనను, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నూతనంగా హాస్పిటల్ ఏర్పాటు చేసే సమయంలో చాలా పర్మిషన్లు అవసరమని, వాటిని సరళతరం చేయాలని కోరారు. రాచమల్లు స్పందిస్తూ ఎన్నికలు పూర్తి అయిన తర్వాత వీటిని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్, సెక్రటరీ హరీష్ కుమార్, షుగర్ డాక్టర్ శంకర్ రెడ్డి తదితరులు వైద్యులు పాల్గొన్నారు.

# జనసేనకు మద్దతు తెలిపిన టు వీలర్ ఆటో అసోసియేషన్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్, రైల్వే కోడూరు టూ వీలర్ ఆటో అసోసియేషన్ జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి హాజరయ్యారు.ఆదివారం విజయ కన్వెన్షన్ నందు టు వీలర్ ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దపోలు సభాపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపా మాట్లాడుతూ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎలాంటి అవసరం వచ్చిన తను ముందుండి వారి సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం రామసుబ్బయ్య,జి భాను ప్రకాష్, ఎం సుబ్రహ్మణ్యం,ముత్యాల కిషోర్,ముని పెంచల్ రెడ్డి,మణి, మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్,ఉత్తరాది శివ,ఎం వెంకటేష్,సి నాగరాజా,రమణ,ఎం సతీష్,రెడ్డి ప్రసాద్,ఎన్ యానదయ్య నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఎన్నికల ప్రచారం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని తుమ్మలపల్లి గ్రామం, జువారి కర్మాగారానికి చెందిన కాలనీలల్లో ఆదివారం కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ ప్రతీ గడపకు వెళ్లి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఆది అంటే అభివృద్ధి అని,ప్రస్తుత ఎమ్మెల్యే కారణంగా జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధికి కుంటు పడిందని అన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఆదినారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా,సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని,తద్వారా సంక్షేమం,అభివృద్ధి రెండూ జరుగుతాయని ప్రజలకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన జగదీష్, మోహన్ రెడ్డి, కుటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



గోపవరం మేజర్ న్యూస్: గోపవరం మండలం రాచాయపేట,సంద్రపల్లె బుచ్చనపల్లె అడుసువారి పల్లె గ్రామాల నుండి వైసిపి నుండి టిడిపిలోకి 45 కుటుంబాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నాగిరెడ్డి శివారెడ్డి జడ్పిటిసి జయరామిరెడ్డిల ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని రాష్ట్రంలో రాజధాని కట్టకుండా మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజల చేతిలో చిప్పపెట్టి రాజధాని లేకుండా చేశారన్నారు. ప్రతినెలా ఒకటో తారీఖున పెన్షన్లు పంపిణీపై రాజకీయం చేసి కొంతమంది వృద్ధుల ప్రాణా లను తీసిన ఘనత మన జగన్మోహన్ రెడ్డికే చెల్లుతుందని వృద్ధుల ప్రాణాల పోతే ప్రతిపక్షాలపై బురద జల్లి జగన్నాటకం ఆడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా మైనింగ్ మాఫియా మద్యం మాఫియాల ద్వారా వైసీపీ నాయకులు దోపిడీకి మొదలు పెట్టారని రాష్ట్రాన్ని గంజాయి మయం చేసి యువతను మత్తులో ముంచెత్తుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థి వచ్చే రోషన్న కమలం గుర్తుపై ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి జయరామిరెడ్డి టిడిపి గోపవరం మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ భాగ్యలక్ష్మి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి ఎస్సీ సెల్ నాయకుడు మల్లికార్జున ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి రమణయ్య కొండయ్య టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజ్జా రోషన్ననను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్నకు మద్దతుగా ఆయన కుమారుడు బొజ్జ కార్తీక్ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వమే అని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా యువ నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, చెన్నారెడ్డి పల్లె తెదేపా నాయకులు కొండా లక్ష్మిరెడ్డి. ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి. పెండ్లిమర్రి మాజీ సర్పంచి గుడిమే జయన్న. ఓబులాపురం బాలస్వామి. మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ఇంటింటి ప్రచారం కోసం మండలం లోని చౌదరి వారి పల్లె లోని రాయల్స్ కాలనీ ఓసీ కాలనీ ఎస్సీ కాలనీలలో అలాగే గుండా పురం బుద్ద నరసన్న పల్లె లలో మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు జనసేన పార్టీ మలోహత్ర ఇంటింటికి వెళ్లి ప్రచార నిర్వహించారు. రెండుసార్లు ఓడిపోయాను ఈ మండల వాసి అయిన నన్ను ఈసారి గెలిపించండి . మండల అభివృద్ధి ఏంటో చూపిస్తాను అని ఆయన అన్నారు. అలాగే మండలంలో భూ సమస్య లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చౌదరి వారి పల్లె ఎస్సీ కాలనీ గుండాపురం జి నరసింహపురం గ్రామాలలో 70 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఆయన రాకతో అడుగడుగున డప్పు వాయిద్యాలతో పటాకులు పేలుస్తూ పూలు చల్లుకుంటూ సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్ తమ్ముడు పుట్ట ఆనంద్ మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి పోలి రెడ్డి ఎస్సార్ శ్రీనివాస్ రెడ్డి చౌదరి వారి పల్లెకు చెందిన నాగ చంద్రుడు నాగరాజు సాంబశివరెడ్డి రామ సుబ్బారెడ్డి సురేందర్ రెడ్డి ఓబుల్ రెడ్డి లెక్కల శివారెడ్డి జనసేన నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో సుంకర



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలో కొత్త ఖాదరబాద్ గ్రామపరిధిలో ఆదివారం నాడు ప్రజలకు బాబు సూపర్ 6 పథకాలను వివరిస్తూ తెలుగుదేశంపార్టీ ఎన్నికల ప్రచారం నిర్వ హిస్తున్న తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, గుమ్మల రవిశంకరరెడ్డి, చెన్నా శ్రీనివాసులు, చారుగంట్ల సూరి, ఆర్.మహేష్ బాబు, జనసేన నాయకులు ఇంజా లక్ష్మిరెడ్డి, మహబూబ్ బాషబి తదితరులు పాల్గొని మే, 13 వ తేదీన జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని, కడప పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి సి.భూపేష్ రెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

# నిజాయితీ నిబద్ధత కలిగిన కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించండి

## డాక్టర్ వైయస్.సునీత రెడ్డి




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన వైయస్.సునీత, యన్.తులసి రెడ్డి కలిసి ప్రచారం నిర్వహిం చారు. రానున్న ఎన్నికలలో నిజాయితి నిబద్ధత కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వైఎస్ షర్మిలారెడ్డి ధ్రువకుమార్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రచారం చేశారు. చట్టసభల్లోకి నిజాయితి గల మంత్రులు వెళ్లాలి గాని హంతకులు వెళ్లకూడదని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు వైయస్ వివేకానంద రెడ్డికి జరిగిన అన్యాయం గురించి ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా తెలుసు కావున వచ్చే ఎన్నికలలో ఓటుతో ఆయనకు అన్యాయం చేసిన వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ఎంతో ఆప్యాయ తగా షర్మిల రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించండి

## ఎన్నికల ప్రచారంలో వైయస్ ప్రమీలమ్మ



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గా పోటీ చేయుచున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి వైయస్ ప్రమీలమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆమె పులివెందుల పట్టణంలోని పెద్ద కొండప్ప కాలనీలో వైసీపీ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో ఆమె ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభు త్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అనం తరం ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాదు..జలగరెడ్డి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: జలగ మనుషుల రక్తం పీల్చినట్లు జగన్ ప్రభుత్వం ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి ప్రజల రక్తం త్రాగుతోందని, అందుకు జగన్ రెడ్డి తన పేరును జలగరెడ్డి మార్చుకుంటే సమంజసంగా ఉంటుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ల కాలంలో ప్రజలపై రూ. 3 లక్షల కోట్లు అదనపు ఆర్థిక భారం పడిందన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది గోరంత అయితే ప్రజల నుంచి లాక్కున్నది కొండంత అన్నారు.

**ప్రాంతీయ పార్టీలు బానిసలు..**రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు బిజెపికి బానిసలని తులసిరెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. అటువంటి బిజెపితో వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు బిజెపి ప్రాపకం కోసం ప్రాకులాడడం శోచనీయమన్నారు. బిజెపి, వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా వైకాపా పాలన



వేంపల్లె మేజర్ న్యూస్: సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగిందని నేతలు యువరాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవికుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిపల్లి, కుమ్మ రాంపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచా రాన్ని జోరుగా కొనసాగించారు. గడప గడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం అమలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే తప్పరని, 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పని అనేక హామీలను అమలు చేశారన్నారు. నాడు దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో వేంపల్లె మండలం అభివృద్ధి చెందిందని, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత అభివృద్ధికి బాటలు వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వస్తే వేంపల్లె మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమన్నారు. అందుకు సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ లకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. అన్న ఆశయ సాధనకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సేవలు ప్రశంసనియమన్నారు. బూటకపు మాటలు, హామీలతో మళ్లీ చంద్రబాబు వస్తున్నారని, తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, సర్పంచ్ మారం సులోచనమ్మ, ఏపిఎన్ఆర్టీ కోఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బైయపురెడ్డి పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే హామీలన్నీ నెరవేరుస్తాం

## డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి



పులివెందులటౌన్. మేజర్ న్యూస్: టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం అని పులివెందుల టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తమ్ముడి కుమార్తె డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రజక కాలనీలో ఆమె ఇంటింటి టీడీపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం. వృద్ధాప్య పెన్షన్ పథకం ద్వారా వృద్ధులకు 4000/- రూ అలాగే దివ్యాంగులకు 6000/- రూ. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 1500/- రూ. ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగులకు నెలకి 3000/- నిరుద్యోగ భృతి. తల్లి వందనం కింద ఎంత మంది బిడ్డలు ఉన్న ఏడాదికి ఒక్కో బిడ్డకి 15000/-రూ. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ఆమె తెలిపారు. అనంతరం టీడీపి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను వారికి అందించి రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు అయిన పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)ని, కడప ఎంపీ అభ్యర్థి భుపేష్ రెడ్డిని గెలిపించాలని స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి పల్లెలో టిడిపిలో పలువురు చేరిక

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం రెడ్డి పల్లె గ్రామంలోని పలువురు నాయకులు బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ యువ నాయకుడు రితీష్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో ఆదివారం కలసపాడు మండలం లోని రెడ్డి పల్లెలో వైసీపీ నుంచి టిడిపిలోకి పలువురు నాయకులు తెలుగు దేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు భూపాల్ రెడ్డి పార్టీలో చేరిన వారికి టిడిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, భూపాల్ రెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు బారెడ్డి నారాయణరెడ్డి రెడ్డి పల్లె టిడిపి నాయకులు కలసపాడు మండల టిడిపి నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న మేనిఫెస్టో అద్భుతం

## ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరి గింది. ఈ సందర్భంగా బద్వేల్ శాసనసభ్యురాలు, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి లో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరల జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోలో అవ్వ తాతలకు 3,500 పెన్షన్, విద్య వైద్య రంగానికి పెద్దపీట, మహిళలకు ఆసరా, సున్నా వడ్డీ పథకాలు అన్న దాతకు జగనన్న ఆసరా వంటి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు జగనన్న మేనిఫెస్టో అద్భుతమని తెలిపారు. 2019 మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు పరిచిన ఏకైక నాయకుడు జగనన్న అని తెలిపారు. మే 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, కడప ఎంపీ అవినాష్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగార్జున్ రెడ్డి, మార్కెట్ మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల అధ్యక్షుడు సీఎం భాష, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయసంకల్ప ప్రచార యాత్రకు విశేష స్పందన

## - దాసిరిపల్లి జయచంద్రా రెడ్డికి జననీరాజనం



కురబలకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం ముదివేడు నందు ఆదివారం తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విజయ సంకల్ప ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ముదివేడు పర్యటనలో దాసరిపల్లి జయచంద్రారెడ్డికి జననీరాజనం పలికారు. ఇందులో భాగంగా స్థానిక చిరువ్యాపారులతో రైతన్నలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రజల కష్టాలు తీరుస్తామన్నారు. తనకు అవకాశం కల్పిస్తే తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, నియోజకవర్గం ప్రచారకర్త మల్లికార్జున నాయుడు, కన్వీనర్ వై.జి. సురేంద్ర, యువత ప్రధాన కార్యదర్శి ఆయూబ్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## యువనేత రితేష్ రెడ్డి



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మెయిన్ రోడ్డు వెంకటయ్య నగర్ శాస్త్రి నగర్ లో ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేతరితేష్ రెడ్డి కుటమీ అభ్యర్థి బొజ్జ రోషన్న విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు గడపగడప తిరిగి కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వు గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా జనసేన నాయకులు రమేష్ బిజెపి నాయకులు బొమ్మన విజయ్ బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బైక్‌ర్యాలీ రోడ్డుషోను విజయవంతం చేయండి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి సారథ్యంలో 29వ తేదీ సోమ వారం సాయంత్రం 4 గంటలకు పోరుమామిళ్ల పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి దగ్గర నుండి కమ్మ వారి పల్లె వరకు బైక్ ర్యాలీ సాయంత్రం 5 గంటలకు అంబే ద్కర్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు షో జరుగునని బద్వేల్ నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అవి నాష్ రెడ్డి , జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ సురేష్ బాబు , ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కావున చైర్మన్లు, డైరెక్టర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు సర్పంచులు, ఉప సర్పంచ్లు , ఎంపీటీసీలు కో ఆప్షన్ నెంబర్స్, వార్డు నెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ ప్రెసిడెంట్లు కోర్ కమిటీ నెంబర్లు, మహిళలు, కార్యకర్తలు నాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

# టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ,అభ్యర్థులను గెలిపించండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కి మద్దతుగా మునిసిపాలిటీ పరిధిలోని 3వవార్డు రాం నగర్, టి బి రోడ్డు నందు ఎన్నికల ప్రచారం ఇంటింటా వరదరాజులరెడ్డి కుటుంబ సభ్యులు ఓటును ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లె అనురాధ అరుణ నంద్యాల మీనా కోమల్ శిల్ప రమణి వసంత కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతి కౌన్సిలర్ జంబాపురం వెంకటలక్ష్మి రామాంజనేయులు వాహిదా జహారబి గుర్రమ్మ మాబుచ్చాన్ విజయలక్ష్మి ఉప్పలూరు విజయలక్ష్మి లక్ష్మణ్ యాదవ్ ఈడిగ రాముడు గంగాధర్ రామచంద్రారెడ్డి కృష్ణారెడ్డి శివశంకర్ రెడ్డి లక్ష్మిరెడ్డి ఫకృద్దీన్ కమాల్ బాషా అమిర్ జగదీశ్వరరెడ్డి దస్తగిరి యుజియల్ శ్రీనివాసులు రాజశేఖర్ రెడ్డి మహిళా నాయకులు భోగాల లక్ష్మీనారాయణమ్మ, లక్ష్మీ, శైలజ పాల్గొన్నారు.

# జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



వేముల మేజర్ న్యూస్: రాష్ట్రంలో పతాకాల అమలలో సంక్షేమ సారథిగా పేరు పొందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి భామర్థి,ప్రముఖ వైద్యులు ఇసి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేముల మండలంలోని స్థానిక నల్లచెరువుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి భామర్థి,ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి,ఎన్నికల ప్రచారం ను , వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివారెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,కడప జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్,వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగ రెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డిలతో కలిసి చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని, మరోసారి జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ముఖ్యమంత్రి గా చేసుకోవాలి అని అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి గా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారు అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ,మాజీ సొసైటీ అధ్యక్షులు నాగెళ్ళ ఈశ్వర్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, ఎంపీటీసీ ఓనిపెంట రామ చంద్ర రెడ్డి, మల్‌రెడ్డి, చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి, వెంకటరమిరెడ్డి, హేమాద్రి, మధు సుధన్ రెడ్డి, సర్పంచ్ వజ్ర నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, నగప్ప,గంగరాజు,నారాయణ స్వామి యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,ఇసి మహేశ్వర్ రెడ్డి,గణేష్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,జే సి యస్ మండల కన్వీనర్ వజ్ర రవీంద్రా రెడ్డి,లాయర్ హరినాథ్ రెడ్డి,కల్లూరు నిరంజన్ రెడ్డి, హరి, చల్లా సునీల్ కుమార్, విశ్వం, లక్ష్మణ, సాగర్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి మలుపు

### మొదటి పేజీ తరువాయి

పెంచలకోన మాజీ బోర్డు మెంబర్ బతుకమ్మరి విజయకుమార్ చౌదరి, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ చుండు ఈశ్వరయ్య, పద్మాకర్ రెడ్డి, గంగిరెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, కేసినేని నారాయణ నాయుడు, ముమ్మినేని విజయ్ కుమార్ చౌదరి, కాకర్ల ప్రభాకర్, లింగుట్ల అశోక్, బి.సి నాయకులు చిన్నం శివయ్య, భీమిశెట్టి నారాయణ, నర్సాపురం శివాజీ, పోలు ప్రేమ కుమార్, కొండంపల్లి మల్లి ప్రవాసాంధ్ర తెలుగుదేశం కువైట్ సభ్యులు కోడూరు వెంకట్, శ్రీనివాస్ చౌదరి, ఓలేటి దివాకర్, మారోతు మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం



మదనపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తవారి పల్లి పంచాయతీ, గౌడసాని వారిపల్లి రజక సంఘం నాయకులతో రాష్ట్ర రజక సంఘాల ఉపాధ్యక్షుడు, మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముసలికుంట నాగయ్య సమావేశమయ్యారు. ఆదివారం మదనపల్లి నియోజకవర్గంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.అంతే కాకుండా దేశంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని, అదే విధంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రం అప్పుల ఊబి నుండి బయట పడాలంటే టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయితేనే సాధ్యమన్నారు.నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే,సమస్యలపై అసెంబ్లీ,పార్లమెంటులో గళం విప్పాలన్న అది ఉమ్మడి పార్టీల అభ్యర్థులతోనే జరుగుతుందని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి దూసుకు పోయాయని,వైకాపా మేనిఫెస్టోతో ప్రభుత్వ వైఖరి తేట తెల్లమైందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సాధికార కమిటీ మెంబర్ రామ్మూర్తి, మదనపల్లి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,రజక సంఘం నాయకులు శివయ్య గౌడ,సానివారిపల్లి రజక సంఘం నాయకులు భాస్కర, సుధాకర, లోకేష్ అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అవగాహన సదస్సు




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఆదివారం ఓటు హక్కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి మునిరత్నం. డాక్టర్ నాగార్జున. జింక సుబ్రహ్మణ్యం. మరియు ప్రొద్దుటూరు స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఎక్కువ శాతం ప్రొద్దుటూరు పట్టణంలో పోలింగ్ శాతం ఎక్కువ అయ్యేటట్టు స్వచ్ఛంద సంస్థలు అవగాహన తీసుకోరావాలని ఓటు హక్కును వినియోగించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మే 13 తేదీన జరగవలసిన జనరల్ ఎలక్షన్లో పట్టణ స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంతైనా అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్. స్నేహ సేవా సమితి వ్యవస్థాపకులు మధుసూదన్ రెడ్డి. విద్యార్థి ఫౌండేషన్ చైర్మన్ విజయ భాస్కర్. స్నేహ ఫౌండేషన్ మనోహర్. వికసితఫౌండేషన్. శూలం లక్ష్మీదేవి. రోటరీ ఇన్నర్ విల్ భారతి. ఉషశ్రీ, ఫ్రెండ్స్ ఫౌండేషన్ జాన్ పాల్. మైఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్. స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇంటింటా ప్రచారం



బద్వేలు రూరల్ మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇంటింటి ప్రచారంలో శరవేగంగా దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని కోటవీధి, బి. కోడూరు మండల పరిధిలోని పెద్దలపల్లెలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు పథకాలను తెలియజేశారు. ఏంటికి వెళ్లిన ఆప్యాయత పలకరిస్తూ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తు కు ఎమ్మెల్యే కి ఒక ఓటు, ఎంపీ అవినాష్ రెడ్డికి ఒక ఓటు వేయాలని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అనూహరీతిలో పెను మార్పులు తెచ్చి ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని చేశారు. నిష్పక్షపాతంగా కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా ప్రతి ఒక్క ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరే ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, బంగారు సీనయ్య, సుందర్ రామిరెడ్డి, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి సౌదరి రామ కృష్ణారెడ్డి, బి. కోడూరు మండలం మాజీ ఎంపీపీ సౌదరి లక్ష్మీదేవి, బి.కోడూరు మండల ఉపమండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బి.కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటసుబ్బారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి నుంచి టీడీపీలో చేరికలు



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని నిడివెళ్ల గ్రామంలో కె.శ్రీనివాస రెడ్డి, కె.రామనాథ రెడ్డి, వి.శివ రామిరెడ్డి, కె.మల్లికార్జున రెడ్డి తో పాటు పలు కుటుంబాలు ఆదివారం పుప్పాల శ్రీధర్ రెడ్డి, పివై. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు పులివెందుల నియోజకవర్గంలో బీటెక్ రవి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన మాజీ డీలర్ మిట్టపల్లి



గాలివీడు, మేజర్ న్యూస్: రాజంపేట ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గాలివీడు మండల గోపసపల్లి గ్రామం చెందిన మాజీ డీలర్ టిడిపి నాయకులు మిట్టపల్లి వెంకటరమణా రెడ్డి ఆదివారం మండల పర్యటనలో భాగంగా గాలివీడులో మర్యాదపూర్వకంగా కలిశారు.కూటమి అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.అనంతరం మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిని,టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాం ప్రసాద్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా తాను రాజకీయాలకు వచ్చానని తమ ప్రాంత ప్రజలకు మంచి చేయాలన్నదే తన సంకల్పమన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడి

### మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడి అని రైతులు సంతోషంగా ఉంటే రాష్ట్రం సంక్షేమం దిశగా ముందుకు వెళుతుందని మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని గాంధీ సర్కిల్, ఉలిమెల్ల రోడ్డు, గాయత్రి నగర్ కాలనీలో ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ప్రజలకు అందించబోయే సంక్షేమ పథకాలు వాటి వల్ల వారికి అందుబోయే లబ్ది గురించి వివరించి వైసీపీ ప్రభుత్వ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడి అని రైతులు సంతోషంగా ఉంటే రాష్ట్రం సంక్షేమం దిశగా ముందుకు వెళుతుందని రైతన్న రాజ్యం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే లక్ష్యం గా గత ఎన్నికల్లో ఏటా రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.12,500 చొప్పున 5 ఏళ్లలో రూ.62.500 ఇస్తామని హామీ ఇచ్చారని. ఆచరణలో మాత్రం ఆ మొత్తాన్ని రూ.13,500కు పెంచి ప్రతి రైతు కుటుంబానికి ఐదేళ్లలో రూ.67,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచడం జరుగుతుందని అందువల్ల రాబోయే ఐదేళ్లలో ప్రతి రైతు కుటుంబం రూ.80 వేల లబ్ధి పొందుతుందని తెలిపారు. ఈ విధంగా రాష్ట్రంలోని 53.58 లక్షల రైతు కుటుంబాలకు రూ.34,228 కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇప్పటి వరకు రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,84,567 కోట్ల రూపాయలను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా వైకాపా పాలన



వేంపల్లె మేజర్‌న్యూస్ : సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగిందని నేతలు యువరాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవికుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందిపల్లి, కుమ్మరాంపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. గడప గడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే తప్పరని, 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పని అనేక హామీలను అమలు చేశారన్నారు. నాడు దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో వేంపల్లె మండలం అభివృద్ధి చెందిందని, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత అభివృద్ధికి బాటలు వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వస్తే వేంపల్లె మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమన్నారు. అందుకు సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ లకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. అన్న ఆశయ సాధనకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సేవలు ప్రశంసనియమన్నారు. బూటకపు మాటలు, హామీలతో మళ్లీ చంద్రబాబు వస్తున్నారని, తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, నందిపల్లి సర్పంచ్ సర్పంచ్ మారం సులోచనమ్మ, ఏపిఎన్‌ఆర్టీ కోఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బైయపురెడ్డి, కుమ్మరాంపల్లి సర్పంచ్ మునేష్, మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, నాయకులు మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

## ఎన్నికల ప్రచారంలో సుగవాసి జానకిరామ్

## అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పూల వర్షం



సిద్ధవటం ఏప్రిల్ 28 మండలంలోని బొగ్గిడివారిపల్లి గ్రామపంచాయతీ లోని నిర్మల్ గిరి కాలనీ,చాముండేశ్వరి పేట గంగానగర్ కుమ్మరి నాయన పల్లి బొగ్గుడి వారి పల్లెగ్రామాలలో రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు జానకిరామ్ జన సేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హరి ప్రసాద్, సుగవాసిశ్రీనివాసులు మాజీ ఎమ్మెల్సీ తనయుడు విష్ణు స్వరూప్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్ర మణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పంపిణీ చేస్తూ రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరియు రాజంపేట బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి ఇద్దరి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రానున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమేనని వారన్నారు మహిళలు అడుగు అడుగున మంగళ హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వృద్ధులకు, 4000 రూపాయలు పెన్షన్, 18సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500రూపాయలు, ప్రతి కుటుం బానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచి తంగా అందిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పార్ల మెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, కార్య దర్శి, నాగముని రెడ్డి, మాజీ ప్రిన్సిపల్ రాజగోపాలయ్య, మల్లు వెంకట సుబ్బారెడ్డి,సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్‌యాదవ్, రాజం పేట నియోజకవర్గ యువ నాయకుడు దారపు నేని రాజ నాయుడు, పాలకొండయ్య, సిద్ధారెడ్డి, ప్రసాద్‌నాయుడు, జింక శివ, పొట్టశివ, గంపల కొండయ్య, జ్యోతి సుబ్బా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కుప్పాల కొండయ్య, కుప్పాల వెంకటసుబ్బయ్య జెసిబి కుప్పాల సాయి చరణ్ ఎన్డీఏ కూటమి సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగాలి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర



ములకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వృక్ష సంపద ఎలా వృద్ధి చెందుతుందో అలా ఓటర్లు పోలింగ్ శాతం పెంచడానికి సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర సూచించారు. ఆదివారం తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర ఓటింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన ఓటు హక్కును తమకు నచ్చిన సరైన నాయకుని ఎన్నుకొని ప్రజాస్వా మ్యానికి జీవం పోయాలన్నారు. ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలందరూ అనుభవించడానికి చక్కటి అవకాశం ఏర్పడుతుందని కాన ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొని పోలింగ్ శాతం పెంచడానికి సహ కరించాలన్నారు. తంబళ్లపల్లి గత సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం 75% ఉందని ఈ మారు ఎన్నికల్లో ఇంకా ఎక్కు వ శాతం ఓటింగ్ జరగడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఓటర్లు తప్పకుండా ఓటు వేయడానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బ్రహ్మయ్య, తహసిల్దార్లు శ్రీదేవి, శ్రీనివాసులు, శ్రీధర్, ఈశ్వరమ్మ, నోడల్ అధికారి రమేష్ బాబు, వీఆర్వోలు రమణ, పూజారి వెంకటరమణ, భద్ర, శ్రీని వాసులు, కంప్యూటర్ ఆపరేటర్లు కిషోర్, దినకర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం కృషి చేసింది వైసీపీనే : అవినాష్ రెడ్డి

## యాదవుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరింత కృషి చేస్తా : రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం కోసం కృషి చేసిన పార్టీ వైసీపీ నే అని వైసీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని రెడ్ల కళ్యాణ మండపంలో ఎంపిపి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల వార్షికోత్సవ సన్నాహక సమావేశంలో ఆయన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డితో కలిసి హాజ రయ్యారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లా డుతూ వైసీపీ హయాంలో బ్యాక్ బోన్ క్యాస్ట్‌గా బిసిలు ఆవిర్భ వించారని తెలిపారు. గతంలో రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన హామీలు విస్మరించే వారని, కానీ హామీలను దాదాపుగా అమలు చేసింది వైసీపీ నే అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం పేరుతో పదవులు కట్ట బెట్టింది వైసీపీనే అన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్‌ని జగన్ మోహన్ రెడ్డి ఎంపిక చేస్తే, అక్కడ ప్రస్తుత ఎంపీ కృష్ణదేవరాయలు తాను టికెట్ దక్కకుంటే పార్టీ వీడతాను అని చెప్పినా కూడా జగన్ మాత్రం అనిల్ వైపే మొగ్గు చూపారని వివ రించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యాదవులు రాచమల్లు గెలుపు కోసం అనునిత్యం పోరా టం చేసే వీరులని తెలిపారు. యాదవులు మరోమారు తమ వైసీపీని ఆదరించాలని కోరారు. ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లా డుతూ యాదవుల రాజకీయ అభివృద్ధి కోసం రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలోనే సోములవారి పల్లి పంచాయతీ సర్పంచిగా రమణయాదవ్ పోటీ చేసిన సమయంలోనే అప్పటి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వ్యతిరే కంగా కృషి చేశారని గుర్తు చేశారు. నంగనూరు పల్లెలో శివాలయం నిర్మాణం కోసం 30లక్షల విరాళం అందించారని తెలి పారు. ఎమ్మెల్సీగా యాదవ సోదరుడు రమేష్ యాదవ్ ను, తనను ఎంపిపిగా చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోములవారిపల్లి పంచాయతీ సర్పంచి ప్రశాంతి, యాదవ ప్రజాప్రతినిధులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# అరాచక పాలనను సాగనంపండి

## మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



గాలివీడు (మేజర్ న్యూస్) వైసీపీ అరాచక పాలనను సాగనంపాలని ఎన్డీఏ ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిం చడం ఖాయమ'ని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం గాలివీడు మండలం నూలివీడు గ్రామంలో జరిగిన బహిరంగ ర్యాలీలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిమల్లి రాంప్రసాద్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారాకనాథ రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం పేరుతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని చిన్నాభిన్నం చేశారన్నారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు.మాజీ ఎమ్మెల్యే ద్వారాకనాథ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా తలపడిన వ్యక్తితో ఈరోజు తన రాజకీయ స్వలాభం కోసం చేతులు కలిపి చట్టపట్టాలేసుకుని ప్రచా రం చెయ్యడం చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.అనంతరం రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వెలిగల్లు నీటిని గాలివీడు మండలంలోని గ్రామ గ్రామనికి అందిస్తా మన్నారు. నూలివీడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చెయ్యడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.ప్రతీ ఒక్కరూ ఈసారి ఎన్డీఏ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

ప్యారంపల్లి తాతిరెడ్డి గారిపల్లి వద్ద వెలసిన శ్రీ వీరాం జనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. ఆలయ ధర్మకర్తలు తాతిరెడ్డి వినీత రెడ్డి, వెంక ట్రామి రెడ్డి వారి కుటుంబ సభ్యులు మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిని, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి ని,మాజీ ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డిను ఘనంగా సన్మానించారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:బద్వేలు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇంటింటి ప్రచారంలో శరవేగంగా దూసుకు పోతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలోని కోటవీధి, బి. కోడూరు మండల పరిధి లోని పెద్దలపల్లెలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వాలు పథకాలను తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవా ల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఎమ్మెల్యే కి ఒక ఓటు, ఎంపీ అవినాష్ రెడ్డికి ఒక ఓటు వేయాలని తెలియ జేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని చేశారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సింగసాని గురు మోహన్, బంగారు సీనయ్య, సుందర్ రామిరెడ్డి, పంచా యతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహా దారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సౌదరి రామ కృష్ణారెడ్డి, బి. కోడూరు మండలం మాజీ ఎంపీపీ సౌదరి లక్ష్మీదేవి, బి.కోడూరు మండల ఉప మండల అధ్య క్షులు శేఖర్ రెడ్డి, బి.కోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం



అట్లూరు మేజర్ న్యూస్: అట్లూరు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం సౌకర్యం కల్పిస్తామని బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితేష్ రెడ్డి,ఎన్డీఏ కూటమి నియోజకవర్గం అభ్యర్థిబొజ్జ రోశన్న తెలియ జేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండ లంలోని మన్యం వారి పల్లి గ్రామ పంచాయతీలోని వలస పాలెం,కాటంవారిపల్లె, నాన్‌రాజ్ పేట, పార్వతి పురం, దీన్నే మీద పల్లె, మన్యంవారిపల్లె గ్రామాలలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, ప్రము ఖ క్రియాశీల నాయకులు అరవ.శ్రీ నువాసుల రెడ్డి, ఎంపీపీ ఇంచార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, మండల పార్టీ అధ్య క్షుడు మల్లికార్జునెడ్డి, కువైట్ ఎన్నారై పాలకొండు. రాజశేఖర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బొవిల్ల జయ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. సందర్భంగా అక్కడ స్థానికప్రజలతో టిడిపి బిజెపి జనసేన శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటన కొనసాగింది. ఉమ్మడి మేని ఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. మే 13 జరగ నున్న ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న తనకు కమలం గుర్తుకు, కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కడపపార్లమెంట్ కార్యదర్శి బొమ్మన సుబ్బ రాయుడు, శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా శ్రీరాములు,పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి పెద్దిరెడ్డి, రామకృష్ణారెడ్డి, అట్లూరు వేణు,జనసేన నాయకులు తప్పెట గంగిరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఉమ్మడి నాయకులు,ఉత్పత్తి రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి,శివకుమార్, చిన్నికృష్ణరెడ్డి,పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ ఐవారయ్య కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఓటమి భయంతో అప్రజాస్వామిక దాడులు : పుత్తా చైతన్య



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలంలోని కోగటం గ్రామంలో మోపూరి ఎల్లారెడ్డిపై దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవాలి కమలాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోగటం గ్రామంలో ఏజెంటుగా ఎల్లారెడ్డి కూర్చుంటాడనే భయంతోనే ఆయనపై దాడులు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, మేనల్లుడు కరుణ్ రెడ్డి వారి అనుచరులు స్కార్పియో వాహనంలో వచ్చి దాడులు చేయడం దుర్మార్గమని మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాచరిక పాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు. పూటకో పార్టీ మారే వారు ఇలాంటి కవ్వింపు చర్యలకు దిగడం మానుకోవాలని హితవు పలికారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల తీర్పు కోరుకుంటున్నామని పుత్తా చైతన్యరెడ్డి అన్నారు.ఓటమి భయంతో అప్రజాస్వామికంగా దాడులు చేస్తూ ఓటర్లను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## ఫిట్స్‌తో ఆటో నడుపుతూ డ్రైవర్ మృతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా కమలాపురం పట్టణంలోని గ్రామచావిడి వద్ద ఆటో డ్రైవర్ మృతి చెందాడు.మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేటకు చెందిన బాబాఫకృద్దీన్ (40) సం, బియ్యం కొనుగోలుకు ఎర్రగుంట్ల వైపు వెళ్ళి తిరిగి ఖాజీపేటకు వెళ్లే క్రమంలో కమలాపురం గ్రామచావిడి వద్దకు రాగానే డ్రైవింగ్ చేస్తున్న బాబాఫకృద్దీన్‌కు ఫిట్స్ రావడంతో ఆటో ప్రక్కకు తిప్పే క్రమంలో రోడ్డు ప్రక్కన గోడకు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. 108 అక్కడికి చేరుకొని పరీక్ష చేసి మృతి చెందినట్లు నిర్ధారించండంతో ఆయన భార్య బోరున విలపించారు.

## ఎన్నికల ప్రచారంలో జూనియర్ బాలకృష్ణకు జన నీరాజనాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆదివారం జూనియర్ బాలకృష్ణ(డూప్) ఎన్నికల ప్రచార పర్యటనకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల విజయానికి జూనియర్ బాలకృష్ణ ఉదయం ముదివేడు క్రాస్ నుండి అంగళ్లు, గట్టు, బి కొత్తకోట, పెద్దతిప్ప సముద్రం, ములకలచెరువు వరకు విస్తృతంగా రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసి అరాచక పాలనతో నేడు వారిని అప్పుల పాలు చేసి నిలువునా ముంచేశాడని దుయ్యబట్టారు. అక్రమాలు, భూ అక్రమణలు, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియాలతో రాష్ట్రం రావణ కాష్టంగా మారి అభివృద్ధిలో 20 ఏళ్ళ తిరోగమనం వైపు నడుస్తోందని దుయ్యబట్టారు. అదేవిధంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో అవినీతి, అరాచక, దౌర్జన్యాల పాలనకు చమరగీతం పాడటానికి తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా రైతు కష్టం తెలిసిన దార్శనికుడు, విద్యావంతుడు, సమర్ధుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, బిజెపి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి అనుభవశాలి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు నడవాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తిరిగి రావాలని ఆయన ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలుతో పాటు బిసి డిక్లరేషన్, పెన్షన్ పెంపు, నిరుద్యోగ భృతి, రైతుకు 20 వేల పెట్టుబడి నిధి, తోపాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. నియోజవర్గంలో పలుచోట్ల ప్రజలు నిజంగా బాలకృష్ణ వచ్చాడని ఉరుకుల పరుగులతో రావడం విశేషం. అనంతరం ములకలచెరువులో ఆయన జయ చంద్రారెడ్డి సతీమణి కల్పనతో కలిసి జయ చంద్రారెడ్డి గెలుపు కోసం ప్రచార పర్వంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జయ చంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి,జనార్ధన రావు తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## ఆటో డ్రైవర్ షబ్బీర్ నిజాయితీ



పీలేరు మేజర్‌న్యూస్ : సొరకాయలపేట నుండి పీలేరుకు ఒక ముస్లిం జంట ఆదివారం పెళ్లి వేడుకకు వెళ్ళుటకు ఆటోలో వచ్చి పర్సు మర్చిపోయి నాలుగు రోడ్ల కూడలిలో ఆటో దిగి వెళ్లిపోయారు. అనంతరం ఆటో డ్రైవర్ షబ్బీర్ సదరు పర్సును గమనించి వారు తిరిగి వస్తారని అర్ధగంట వేచి ఉండి తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్లో పర్సును అప్పగించుటకు ఆటో డ్రైవర్ షబ్బీర్ స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్లగా అప్పటికే బాధితులు కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయుటకు ఉండడంతో ఆ పర్సును ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, పోలీసులు సమక్షంలో వారికి అప్పగించారు. పర్సులో 15వేల రూపాయల విలువ గల వెండి, 5వేల రూపాయలు నగదు ఉన్నది. ఆటో డ్రైవర్ నిజాయితీకి పోలీస్ అధికారులు, మాషాఅల్లా ఆటో యూనియన్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు,ఆర్టీసీ బస్టాండ్ మషాఅల్లా ఆటో ఆటో డ్రైవర్ షబ్బీర్ భాష, యూనియన్ నాయకులు చాంద్ భాషా (చాను), హుస్సేన్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చెప్పిందే చేస్తాడు

రాష్ట్రంలో వైసీపీ హవా

పులివెందులలో గతం కంటే ఎక్కువ మెజారిటీ



తొండూరు. మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చేస్తాడని, టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పి మోసం చేస్తాడని, జగన్ వెంటే జనం ఉన్నారని గెలిచేది వైసీపీ అని పులివెందులలో గతం కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఓటర్ ను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా మీడియా తో ఆమె మాట్లాడుతూ గతంలో కూడా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన హామీలన్నీ మోసపూరితమైన హామీలేనని వైయస్ జగన్ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ అవినాష్ సతీమణి సమత రెడ్డి, అభిషేక్ రెడ్డి సతీమణి కృష్ణ చైతన్య, వైసీపీ నాయకులు దశరథరామిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత



వేంపల్లె మేజర్‌న్యూస్: 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు స్కాలర్షిప్ అందజేశారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆవోపా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ సాయి కంప్యూటర్స్ అధినేత నారాయణ సుబ్బారావు కుమారుడు సుబ్బయ్య నగదు స్కాలర్షిప్ ను అందజేశారు. 583 మార్కులు సాధించిన తేజశ్రీ కీ రూ. 5 వేలు, 580 మార్కులు గంగప్రణవి కీ రూ. 2.500, 580 మార్కులు వేదశ్రీ కీ రూ. 2.500, 578 మార్కులు సాధించిన వర్షితకు రూ. 2 వేలు చొప్పున స్కాలర్షిప్ నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, ఆవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి 50 కుటుంబాలు జనసేనలోకి చేరిక



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం కేంద్రంలో కలసపాడు బలిజ వీధిలో భవనాసి ఈశ్వర్ రెడ్డి తిమ్మిశెట్టి నవీన్ వెంకటేష్ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలో చేరారు బద్వేలు నియోజకవర్గ పి ఓ సి జనసేన నాయకులు బసవి రమేష్ మరియు బద్వేల్ నియోజకవర్గ జనసేన నాయకులు నందకిషోర్ భవనాశి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరికి జనసేన పార్టీ కండువాలు కప్పి జనసేన కుటుంబంలోకి ఆహ్వానించారు వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీలోకి 50 కుటుంబాలు పైగా జనసేన పార్టీలో చేరారు బసవి రమేష్ మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరమామిళ్ల మండల నాయకులు ఎక్కలూరి సిద్దు షేక్ ఇమ్రాన్, వంశీ జనసేన నాయకులు తరుణ్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు తోట బాలచంద్రుడు, బాలకృష్ణ, హరికృష్ణ, వెంకటేష్, రామచంద్ర, నాగరాజు, బాల సిద్దయ్య, యువతి యువకులు బలిజ వీధి ప్రజలు పాల్గొన్నారు.

## తండ్రి కోసం తనయుడు జోరుగా ప్రచారం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడులో ఆదివారం ఉదయం బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం జనసేన పార్టీ, టిడిపి పార్టీ, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న కుమారుడు కార్తీక్ కలసపాడు టౌన్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో తన తండ్రికి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధికంగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు భవనాసి ఈశ్వర్ రెడ్డి భవనాసి తిమ్మిశెట్టి నవీన్ వెంకటేష్ అశోక్ తిమ్మిశెట్టి శ్రీకాంత్ అక్కి శెట్టి రాజా కొమరోలు శ్రీను ఉదయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

## మరోసారి వైకాపాను ఆదరించండి

ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్

రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం మండలం రామసముద్రం గ్రామం దిగువ హరిజనవాడ, ఎగువ హరిజనవాడ, దిగువపేట, నందు మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి నిస్సార్ అహ్మద్ ఎన్నికల ప్రచారంలో పర్యటిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల ప్రసార కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం చేపట్టిన పథకాలను మరియు మరల కొత్తగా విడుదల చేసిన మేనిఫెస్టోను వివరిస్తూ గత 14 ఏళ్ళు పాలించిన చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం ,అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నిస్సార్ అహ్మద్ అయిన నన్ను మరియు రాజంపేట ఎంపీ అభ్యర్థి అయిన పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఫ్యాను గుర్తుకే మీరు ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ నంది కిషోర్ రెడ్డి, పాలబత్తుల సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా, సచివాలయ కన్వీనర్ భాస్కర్, బాబా ,జబి భాష, సిహెచ్ ప్రకాష్ శివ కృష్ణప్ప మెకానిక్ వెంకటేష్, టపాల్ మస్తాన్, శేషాద్రి, నరసింహులు, కొమ్ము నారాయణస్వామి, గ్రామంలో ఉన్న నాయకులు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరోసా ఇవ్వని జగన్ మేనిఫెస్టో



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ : మోసపూరిత హామీలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో ప్రకటించారని ముమ్మాటికి యువతకు విద్యార్థులకు మేనిఫెస్టో నిరాశపరిచారని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. ఆదివారం నాడు లక్కిరెడ్డిపల్లె మండలంలో శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో వారు మాట్లాడుతూ.. అమ్మఒడి పథకం కింద పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఏడాదికి 15వేలు ఇస్తామని 2019 మేనిఫెస్టోలో వైసీపీ పేర్కొంది. మొదటి ఏడాది 15వేలు ఇచ్చింది. మరుగుదొడ్ల నిర్వహణ కోసం వెయ్యి తిరిగివ్వాలంటూ, రెండో ఏడాది వెయ్యి కోత పెట్టి 14వేలే ఇచ్చింది. ఆ తర్వాత ఏడాది పాఠశాలల నిర్వహణ కోసమంటూ మరో వెయ్యి కోత పెట్టి13 వేలే జమ చేసింది. చివరి సంవత్సరం అమ్మఒడి విడుదలే చేయలేదు. ఏటా 15వేలు చొప్పున ఐదేళ్లు ఇస్తామని చెప్పిన జగన్. నాలుగు విడతల్లో మాత్రమే,అందులోనూ కోతలతో అమ్మఒడి అమలు చేశారు. చివరి ఏడాది రకర కాల సాకులతో 1.34 లక్షల మందిని అనర్హులుగా తేల్చారు. మళ్లీ గెలిస్తే ఏడాదికి రూ.17 వేలు చొప్పున ఐదేళ్లలో రూ.85వేలు ఇస్తామని 2024 మేనిఫెస్టోలో పేర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షలు ఉద్యోగులు భర్తీ చేస్తామని ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు నిలువునా ముంచేశారు.ఐదేళ్లలో ఏపీపీఎస్సీ ద్వారా 2,210 పోస్టులు కు ప్రకటన ఇవ్వగా వీటిలో కొన్ని మాత్రమే భర్తీ చేశారు. ఉపాధ్యాయ ఖాళీలు 28000 ఉండగా 6100 పోస్టులకు ఎన్నికలు ముందు డీఎస్సీ ప్రకటన ఇచ్చారు.ఎన్నికల కోడ్ తో ఇది కూడా వాయిదా పడింది.పోలీసు ఉద్యోగాలు ఏటా 6500 చొప్పున భర్తీ చేస్తామన్న హామీకి దిక్కు లేకుండా పోయింది. 411 ఎస్సై పోస్టులను నింపి సరి పెట్టుకున్నారు.విశ్వవిద్యాలయాల్లో 3200 పోస్టులు భర్తీకి ప్రకటన ఇచ్చిన అది కూడా న్యాయ వివాదాలతో నిలిచిపోయిందని కావున వైసీపీ సర్కార్ ను నిరుద్యోగ యువకులు విద్యార్థులు నమ్మేస్థితిలో లేరని వారన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు మండలం నాయకులు రమణ, భాస్కర్, రవితేజ, రఫీ, సురేంద్ర, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం

### మొదటి పేజీ తరువాయి

వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు మంచి చేసిన ముఖ్యమంత్రిని ఆశీర్వదించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులరెడ్డి వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి ఎంపీపీ చంద్ర రాష్ట్రస్థాయి డైరెక్టర్లు మలిశెట్టి వెంకటరమణ గుంటి వేదవ్యాస్ చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ లో ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీ కర్ పోలోపల్లి పంచాయతీ సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు అద్భుతమైన ఆతిథ్యంతో పాటు ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఎమ్మెల్యే కితాబిచ్చారు

## తెలుగు యువతే పార్టీకి రక్షణ కవచం

### మొదటి పేజీ తరువాయి

నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన ఇసుక, మైనింగ్ మాఫియా, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలు, నిరుపేదల భూ ఆక్రమణల పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్, 4000 పెన్షన్, 3000 నిరుద్యోగ భృతి, రైతుకు 20,000 పెట్టుబడి నిధి పథకాలపై అవగాహన ప్రజలకు అవగా హన పెంచాలని కోరారు. అనంతరం తెలుగు యువత అధ్య క్షుడు శ్రీనాథ్ రెడ్డి ఎన్నికల్లో తెలుగు యువత పాత్ర, ఎన్నికల వ్యూహంపై నాయకులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి.రమణ, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్ రెడ్డి, తెలుగు యువత యూత్ ప్రెసిడెంట్ అయూబ్, యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, యువ నాయకులు చిటికి శివారెడ్డి, మస్తాన్ నియోజకవర్గంలోని తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలేరు వాగు నుంచి కుందూకు నీటి తరలింపు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: గత ఏడాది వర్షాలు లేక వంకలు వాగులు నదుల్లో చుక్కనీరు కనిపించడం లేదు. ఈ ప్రాంతంలోని కుందూనది ఎండిపోయింది. పశువులకు ఎక్కడేగాని చుక్కనీరు లభించడం లేదు.ఈ పరిస్థితుల్లో అవుకు రిజర్వాయర్ నుంచిపెద్దమడియం-ఉయ్యాలవాడ గ్రామాల మధ్య ఉన్న పాలేరు వాగు నుంచి కుందూనదికి నీటిని తరలిస్తున్నారు. ఆదివారం జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి కుందూనది లోకి స్కవర్ వెన్స్ ద్వారా 30 క్యూసెక్కులు నీరు విడుదల అవుతున్నట్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆ నీరు నదిలో జాలుగా ప్రవహిస్తోంది. రాజోలి ఆనకట్ట నీటితో నిండాలంటే 9.7 అడుగులు నీరు చేరాల్సి ఉంటుంది. తాగునీటి అవసరాలకుఈ నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండు వేసవిలో ఆ గుక్కెడునీరు అమృతంలా ఎన్నో అవసరాలను తీరుస్తుంది. కుందూలో నీరు ప్రవహిస్తే తప్ప నది పరివాహక గ్రామాల్లోని తాగు నీటి బోర్లకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది.

## ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కోవాలి : ఎస్పీ



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఎస్పీ కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ గ్రామంగా గుర్తించిన చింతకొమ్మ దిన్నె గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట చింతకొమ్మదిన్నె సి.ఐ శివశంకర్ నాయక్, సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం

### లక్ష రూపాయలు ఆస్తి నష్టం



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం రావులపల్లె పంచాయతీ రావులపల్లె గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు వరిగడ్డి వామికి నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమైంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రావులపల్లి గ్రామానికి చెందిన పోలు రామచంద్రారెడ్డి అనే రైతు తన ఇంటి వెనకాల కలంలో ఐదు ఎకరాల వరి కట్టలను వామిగా ఏర్పాటు చేసు కొన్నారని ఆదివారం అంకాలమ్మ జాతర సందర్భంగా గ్రామస్తులంతా బంధు వర్గాలతో అందరూ సంతోషంలో ఉండగా రామచంద్రారెడ్డి గడ్డివామి ఒక్కసారిగా అలజడి చెలరేగడంతో గ్రామస్తులంతా గడ్డివామి దగ్గరికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. పూర్తిగా కాలిపోయిందని గడ్డివామి విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. పక్కనే ఉన్న మరో గడ్డివామికి నిప్పు అంటుకునే లోపల గ్రామస్తులు చేరుకొని గడ్డివామి కట్టలను దూరంగా విసిరేశారని తెలిపారు. గ్రామస్తులు అందించిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. రైతు పోలు రామచంద్రారెడ్డి తమకు జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం ఏదైనా సహాయం చేయవలసిందిగా కోరాడు.

## శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ విమాన గోపురం మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవ మూడవ రోజు సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, ద్వారాధన,రుద్ర హోమం, మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, పంచామృత అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలతో పాటు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు, పలురం కృష్ణయ్య స్వామి, హరికుమార్స్వామి త్రివిక్రమ్ స్వామి, గ్రామ పెద్దలు ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి



బద్వేలు మేజర్‌న్యూస్: ఆదివారం బద్వేలు పట్టణంలో బద్వేలు నియోజకవర్గ ఎన్నికల నిఘా వేదిక సమావేశం నియోజకవర్గ కన్వీనర్ బద్వేల్ గురుమూర్తి ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ వెంకటస్వామి, జమ్మలమడుగు నియోజకవర్గ కన్వీనర్ సి. రెడ్డయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ మే 13 వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలు నిజాయితీగా,నిస్వార్థంగా, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా ఓటర్లందరూ తమ ఓటును హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా, నిస్వార్థంగా,నిజాయితీగా జరగడానికి ఏడు మండలాలలో ఎన్నికల నిఘావేదిక కన్వీనర్లను నియమించి వారికి గుర్తింపు కార్డులను ఇచ్చి బద్వేలు నియోజకవర్గంలో పనిచేయునట్లు చర్యలు తీసుకొనడమైనది.ఏడు మండలాలలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా కార్యక్రమాలు జరిగితే వెంటనే విషయాన్ని నియోజకవర్గ ఎన్నికల అధికారులకు,జిల్లా అధికారులకు మరియు నిఘావేదిక కన్వీనర్లకు తెలయచేయాలన్నారు.గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది ఎక్కడైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం గాని డబ్బులకు మద్యానికి ప్రలోభ పెట్టడం గాని జరిగితే కన్వీనర్లు వెంటనే నియోజకవర్గ కన్వీనర్ కు జిల్లా కన్వీనర్ కు మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఎన్నికల కమిషన్కు కూడా తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య యాదవ్, ఒ.యస్.వి ప్రసాద్, నాగిపోగు నారాయణ, రామ్మోహన్ రావు, వుప్పలూరు మునెయ్య, గిలక మునెయ్య, యన్. చిన్నయ్య, అన్వర్ భాషా పాల్గొన్నారు.

## అవిలి ఎరికలమ్మ నేత్రదానం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ప్రశాంతి నగర్ కి చెందిన అవిలి ఎరికలమ్మ (75 సంవత్సరాలు) ఆదివారం మరణించడం తో ఆమె కుమారులు గుర్రప్ప, పెద్దబాబు కోడల్లు లక్ష్మీదేవి, పద్మావతి, మనవళ్ళు గురుచరణ్, సుధీర్, మనవరాలు సాయి సునయన లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలు ఇంటివద్ద కి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణించినట్లు అయితే నేత్రదానం పై అవగాహన కల్పించి నేత్రదానానికి అంగీకారం తెలిపిన అనంతరం 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు సేకరించి అంధత్వం తో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక చీకట్లో ఉన్న వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు దేవుడు మనిషి ఇచ్చిన గొప్ప వరం ఈ నేత్రదానం అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఎపి ఐక్యవేదిక రాష్ట్ర ఛైర్మన్ సూర్య నారాయణ



కడప అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి, ఓ.పి.ఎస్‌ను అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఛైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం నగరంలోని సాయి శ్రీనివాస గార్డెన్స్‌లో ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యో గులు, రిటైర్డ్ ఉద్యోగులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలు పరిష్కరిం చడంలో ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. కర్తవ్యం నిర్వహణలో బాధ్యతగా మెలిగిన ఉద్యోగులపై కొంతమంది విష ప్రచారం చేస్తూ అసలు ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ అవసరం లేదని ప్రజల నుంచి ఉద్యోగులను దూరం చేస్తున్నారని అన్నారు. మన ఆత్మగౌరవం హక్కుల కోసం సంఘటితంగా పోరా టాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భజనతో కాకుండా బాధ్యతతో, పార్టీలతో కాకుండా ప్రభుత్వంతో అనే నినాదంతో ఐక్యవేదిక పనిచేస్తుందని తెలిపారు. 12వ పిఆర్సీ వెంటనే అమలు చేసి సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.రూ.25 వేల ఓట్లకు పైగా ఉన్న పెండింగ్ పి. ఆర్.సి, డిఎ, ఎస్.ఎల్.ఎస్, ఏపీజీఎల్ఐ తదితర బకాయిలను సకాలంలో చెల్లించాలని కోరారు. క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు పెన్షన్లు చెల్లించేలా చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంఆర్ కంటింజెంట్ , కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. టీచర్స్ యానిఫైడ్ సర్వీస్ రూల్స్ సమస్య కు శాశ్వత పరిష్కారం, మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యా య, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర సెక్రటరీ జనరల్ బాజీ, జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి జే. సుదర్శన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా వ్యూహం

మొదటిపేజీ తరువాయి



ఎరుగని వైఎస్ఆర్ కుటుంబం మీద ఎమ్మెల్సీగా గెలిచి రాష్ట్రస్థాయిలో చరిత్ర సృష్టించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్లో మూడు రాజధానుల బిల్లును గవర్నర్ ఆమోదించిన నేపథ్యంలో అందుకు నిరసనగా తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2020 నవంబర్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితుడయ్యాడు. 2024 ప్రత్యక్ష ఎన్నికల్లో టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పై పోటీ చేస్తున్నాడు. వైయస్సార్ కూడా గతంలో తమ కుటుంబ సభ్యులనే మండలాల ఇన్చార్జిలుగా నియమించి రాజకీయంగా వైయస్ కుటుం బానికి తిరుగులేకుండా చేసుకున్నారు. అదే బాటలోనే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా చేసుకొని తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజ ల్లోకి చేరవేసేందుకు తమ కుటుంబ సభ్యులను మండలాలకు ప్రచారకర్తలుగా నియమించి ప్రతిరోజు అన్ని మండలాల ప్రచారాలలో పాల్గొంటూ ఓటర్లకు భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే జరిగే మేలు గురించి వివరిస్తూ అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో జరుగుతున్న అవినీతి వైసీపీ నాయకుల అరాచకాలు తదితర వాటిని ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అలాగే టిడిపి నాయకులలో, కార్యకర్తలలో ధైర్యాన్ని నింపుతూ వైసిపి అసమ్మతి నాయకులతో చర్చలు జరుపుతూ తెదేపాలోకి ఆహ్వానిస్తూ గెలిచి చరిత్ర సృష్టించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.

# జగన్ అహంకారానికి పులివెందుల ప్రజలు బుద్ధి చెబుతారు

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. రవీంద్రనాథ్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అహం కారానికి, నిర్లక్ష్యానికి పులివెందుల ప్రజలే వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని కూటమి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లిలో స్థానిక నాయకులతో కలిసి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, లతారెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామిరెడ్డిలు ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటి ప్రచారంలో టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను చూసి వైసీపీ నాయకులే అసంతృప్తితో ఉన్నట్లు చెప్పారు. స్వయంగా వైసీపీ నేతలే వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని చెప్ప డం జరుగుతుందన్నారు. గతంలో చెప్పిన పథకాలు అన్ని 99 శాతం పూర్తి చేసి నట్లు అబద్ధాలు చెప్పడం జరిగిందని, జగన్ చెప్పిన హామీల్లో మద్య పాన నిషే దం, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దుతో పాటు అనేకం అమలు చేయలేదన్నారు. టైటిల్ యాక్ట్ గురించి కూడా ప్రజలు చర్చించుకోవడం జరుగుతున్నదని చెప్పా రు. పాసు పుస్తకం మీద జగన్ ఫోటో ఉంటే ఆ భూములను కూడ తాకట్టు పెట్టే అవకాశం ఉందని ప్రజలే అంటున్నారని చెప్పారు. మళ్లీ కొత్తగా సచివా లయల్లో రిజిస్ట్రేషన్లు అంటూ పెట్టి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా జిరాక్స్ మాదిరి సర్టిఫికెట్లు ఇచ్చి అదే కరెక్ట్ అని జగన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం రాదు ఒక వేళ వస్తే స్థలాలు అన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకోవాలన్నా ఆలోచన జగన్ రెడ్డి ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తునే ఉన్నారని చెప్పారు. నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు సిఎం ముఖానికి ప్లాస్టర్ వేసుకొని రావడం జరిగిందని చెప్పారు. ప్లాస్టర్ తీసిన తర్వాత ఒక కుట్టు కూడ కనపడలేదని ఎద్దేవా చేశారు. అంతా డ్రామా అన్నారు. వెల్లంపల్లె విషయం చెప్పితే దారుణం అన్నారు. డాక్టర్లు వెల్లంపల్లెకి కంటికి కట్టు వేసుకోవాలని చెప్పారు కాని ఏ కంటికి అని చెప్పక పోవడంతో ఆయన మాత్రం ఒక రోజు కుడి కన్నుకు, మరో రోజు ఎడమ కన్నుకు కట్టు వేసుకోవడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు ప్లాస్టర్ వేసుకోవడం జరిగిందని చెప్పారు.

# టిడిపి వైపు బలిజ సంఘీయులు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ బలిజ సంఘం ఆధ్వర్యంలో పెన్నా నది ఒడ్డున గల ఆదివారం బలిజ కళ్యాణ మండపం నందు టిడిపి మాజీ పట్టణ అధ్య క్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ బుక్కపట్నం జయశంకర్, బలిజ సంఘ నాయకుల ఆధ్వర్యంలో బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రతి ఒక్క బలిజ కులస్తులు ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపిం చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని, రానున్న టిడిపి ప్రభుత్వంలో బలిజ లకు పెద్దపీట వేయాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా జనసేన నాయకులు మంచి శివ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధికంగా బలిజ కులస్తులు ఉన్న గ్రామం తాళ్లమాపురం అని, అలాంటి ఈ గ్రామంలో 2019 నుండి ఎటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని తమ ఆవేదన ఫ్లెక్సీలు రూపంలో ఇక్కడి స్థానిక నాయకులకు ప్రభుత్వానికి తెలియజేసిన సరైన స్పందన లేదని, నాడు వరద హయాంలో వేసిన రోడ్లు తప్ప వాటికి మరమ్మత్తులు చేసిన పాపాన ఈ ప్రభుత్వం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ ఎన్నికలలో తాళ్ల మాపురం గ్రామ ప్రజలు వరదకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ, సరైన సమయంలో సరైన నిర్ణయం పవన్ కళ్యాణ్ తీసుకున్నారని, జగన్ దుర్మార్గపు పాలన, మరోమారు వైసిపి అధికారంలోకి రాకూడదు అనే దృఢనిశ్చయంతో పవన్ టిడిపి తో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. కాపు కార్పొరేషన్ రద్దు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కుతుందని, రానున్న టిడిపి ప్రభుత్వంలో బలిజ కులస్తులకు పెద్దపీట వేసి కార్పొరేషన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు. కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఉన్న కాపు, బలిజ కులస్తులను ఆర్థికంగా అణగదొక్కిన వైసీపీ ప్రభుత్వానికి కులస్తులు సరైన పాఠం చెప్పాలని, రానున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా వరదను గెలిపించాల్సిన బాధ్యత బలిజలపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ ముఖ్యులు సొద్దల మధు, రిటైర్డ్ ఎస్ఐ శంకర్, మందాల మునయ్య, మాజీ కౌన్సిలర్ ఘంటసాల సావిత్రమ్మ, కోటా శ్రీదేవి, తదితరులు పాల్గొనగా టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, వివిఎస్ ముక్తియార్, అత్యధికంగా బలిజలు ఈ సమావేశానికి హాజరై తమ పూర్తి సహాయ సహకారాలు ఈ ఎన్నికలలో టిడిపికి అందిస్తామని వాగ్దానం చేశారు.

# కురవంకలో వైసీపికి ప్రజాభిమానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల రథసారథికి మరోసారి పట్టం కట్టాలని కురవంక పంచాయతీలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ లు కోరారు.కురవంక పంచాయతీలో సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈ ఎన్నికల ప్రచారానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్,కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాస్,ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా కిరణ్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారికి చీని కాయలతో ఏర్పాటు చేసిన గజమాలతో క్రేన్ సహాయంతో స్వాగతం పలికి అనంతరం ఎన్నికల ప్రచార రథంపై ర్యాలీగా వెళ్లారు. గత సంక్షేమ పథకాలతోపాటు నూతనంగా విడుదల చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రతి ఇంటికి మంచి జరిగింటేనే ఓటు వేయండని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరుతున్న విషయాన్ని ప్రజలకు తెలిపారు.ఈ విషయా న్ని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కురవంక పంచాయతీలో సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి జరిగిందని నాయకులు కొనియాడారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్,ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి శేఖర్ రెడ్డి,ముబీనా సలీం,ఈశ్వర నాయక్, రేణుక, మాజీ సర్పంచ్ బయ్యా రెడ్డి, జాన్ బాబు, రామిరెడ్డి గారిపల్లి రజిని కుమార్, పొన్నేటి పాలెం రాజు,పొన్నేటి పాలెం చలపతి,బుల్లెట్ షఫీ, వినుతా బాయి,మాజీ సైని కుడు చిపల్లి మల్లికార్జున రెడ్డి, పొన్నేటి పాళ్యం రాజు, చిప్పిలి చిన్న,చిప్పిలి భయ్యా రెడ్డి, నాగిరెడ్డి, బివైఎస్ పునీత్, సుధాకర్, నవీన్, దేగల నిరంజన్, దేగల శ్రీధర, శేఖర్, ఇమ్రాన్, కురవంక కుమార్, కైఫ్ మోహనలతోపాటు వైసిపి పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు బలమిచ్చువాడు దేవుడు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: సాతాను మనిషిని బలహీన పరిస్తే మనకు బలమిచ్చు వాడు దేవుడని ముఖ్య ప్రసంగీలుకు పాస్టర్ గోర్ల ప్రసన్న కుమార్ అన్నారు. స్థానిక మాసాపేట కొత్త కొట్టాలు లో ఉన్న ఎలీము ప్రార్ధనా మందిరంలో పాస్టర్ దాసరి సుధాకర్, పాస్టరమ్మ సువర్ణమ్మల ఆద్వర్యంలో ఆదివారం ఒక రోజు ప్రత్యేక కూడిక ప్రార్ధనలు జరిగాయి ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేవుడు తగిన సమయంలో తగిన రీతిగా పెద్ద బహుమతిని ఇస్తాడని చెప్పారు. అనంతరం ఆ చర్చి పాస్టర్ దాసరి సుధాకర్ ప్రసంగిస్తూ సాతానుకు ప్రార్థనంటే భయమని ప్రార్థనతో మనం దేవుని ద్వారా ఏదైనా పొందవచ్చుని అన్నారు ప్రార్థనల్లో ఎంతో శక్తి ఉందిని చెప్పారు సంఘ ప్రార్ధన,ఉజ్జీవ ప్రార్ధనల ద్వారా ఆశీర్వాదాలు పొందవచ్చు అని అన్నారు ఇందులో చర్చి సభ్యులు ఏసురత్నం,శరత్ కుమార్ లతో పాటు మహిళలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 30 మంది ప్రముఖ నర్తకీమణులతో నృత్యప్రదర్శన

కడప ఎర్రముక్కపల్లె మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నేడు సోమవారం సాయంత్రం 5–30 గంటలకు అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా తిరుపతి లోని భారతీయ నృత్యసంస్థాన్‌కు చెందిన 30 మంది ప్రముఖ నర్తకీమణులతో భరతనాట్యం, కూచిపూడి నృత్యప్రదర్శనలను నిర్వహిస్తు న్నట్లు యోగివేమన విశ్వవిద్యా లయం వైస్–ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని విద్యార్థులు, పాఠకులు, కళాప్రియులు వినియోగించుకోవాలన్నారు.

## 138వ మే డే ను జయప్రదం చేయండి




బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : 138 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ సమితి గౌరవాధ్యక్షులు యస్. మనోహర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సమావేశం ఆదివారం స్థానిక పిటిఎం రోడ్డులోని కార్యాలయంలో మండల సమితి ప్రధాన కార్యదర్శి జి.రఘునాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యస్.మనోహర్ రెడ్డి, యస్.బషీర్ ఖాన్, జీ. రఘునాథ్, నియోజకవర్గ సమితి అధ్యక్షులు యస్. సలీం భాషా మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి వీరోచిత పోరాటం చేసి, పోలీసుల కాల్పుల్లో మరణించిన అమరవీరుల జ్ఞాపకార్థం మే 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఏఐటీయూసీ బి. కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక పీటియం రోడ్ లోని జెండా దిమ్మె వద్ద ఎర్రజెండాను ఎగురవేసిన అనంతరం, అమరులకు నివాళులర్పించి కార్మికులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు హెచ్.షమీవుల్లా, ఎం.అష్రఫ్ అలీ, ఎస్.తంబయ్యశెట్టి, వీ.రాము, యస్.ఆజాద్ బాషా, జి.నారాయణస్వామి, ఎం.గంగులప్ప, కె.బాలకృష్ణ, గఫూర్, పి.జవహర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మే 4న పరకాల ప్రభాకర్ సదస్సును జయప్రదం చేయండి

### కడప సిటిజన్స్ ఫోరం



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ కడప సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మే నెల 4 వ తేదీ సాయంత్రం 5 గంటలకు నగరంలోని శంకరాపురం నమస్తే బోర్డు వద్ద ఉన్న ఐఎంఎహాల్‌లో 'మన ఆర్థిక పరిస్థితి– దేశ భవిష్యత్తు' అనే అంశం పై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ ఫోరం కన్వీనర్ డాక్టర్ సి. ఓబుల్ రెడ్డి, బీ లక్ష్మి రాజా లు తెలిపారు ఆదివారం స్థానిక వైయస్సార్ ప్రెస్‌క్లబ్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆర్థికవేత్త విశ్లేషకులు ప్రధాన వక్తగా పరకాల ప్రభాకర్ వస్తున్నట్లు చెప్పారు. దేశం వెలిగిపోతోందని పేదరికం తగ్గిపోయింది అంటున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీలు చెప్పడం సిగ్గుచేటన్నారు అందులో వాస్తవం లేదని పేదరికంతో ప్రజలు అల్లాడుతున్నారని నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెలుతుంటే బిజెపి నాయకులు మాత్రం ఇలాంటి మాటలు చెప్పడం విడ్డూరమన్నారు దేశంలో దెబ్బ తిన్న ఆర్థిక వ్యవస్థను వెలికితీయటానికి ఈ సదస్సుకు ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ హాజరౌతున్నట్లు చెప్పారు ఈ సదస్సు ద్వారా అన్ని అంశాలను కూలంకుషంగా తెలియజేయటానికి అలాగే హాజరైన వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరుగుతుం దని చెప్పారు కావున ఈ సదస్సుకు మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బ్యాంకింగ్, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజలు తదితర రంగాల అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో లెనిన్ ప్రసాద్, భాస్కర్,శివ రాం గౌతం, కామనురుశ్రీనివాసులు రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు నిర్వహించిన.. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో శ్రీనివాసులు అనే వ్యక్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,రవి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 91 82972 53484, 91 91822 44150. నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారి గుడి ప్రత్యేక అలంకరణలు గజమాల చేశారు ఆదివారం తెల్లవారుజాము నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు బోనాలు, కాయ కర్పూరం సమర్పించి కోరిన కోరికలు తీర్చే తల్లి నడివీధి గంగమ్మ తల్లి అని భక్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజాన్ని సంస్కరించేది నాటకమే

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: సమాజాన్ని సంస్కరించేది నాటకమే నని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు ఆ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ కల్చరల్ క్లబ్ లో కాళ్లకూరి 154వ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే నాటి సమాజాన్ని సంస్కరించే సాంఘిక నాటకాల్ని రాసి కాళ్లకూరి నారాయణరావు సంఘసంస్కర్తగా కీర్తింప బడ్డారని చెప్పారు వేశ్యా వృత్తిని నిరసిస్తూ ఆయన రాసిన 'చింతామణి' నాటకం కొన్ని వేల సార్లు ప్రదర్శింపబడి ప్రేక్షకాదరణ పొందిందని అన్నారు.డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి,జీవకళ సత్యనారాయణలు మాట్లాడుతూ కాళ్లకూరి మద్యపానం వల్ల జరిగే అనర్థాలను 'మధు సేవ' నాటకం ద్వారా, వరకట్నాల వల్ల ఎదుర్కొనే ఇబ్బందుల్ని 'వర విక్రయం ' నాటకం ద్వారా తెలియజేశారన్నారు. డి.గంగయ్య,శ్రీనివాసరాజు, ఓబులేసు, బాల ఓబయ్యలు కాళ్లకూరి చేసిన సంఘసంస్కరణల విధానాన్ని, ఆయన నాటక సాహిత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాళ్ళకూరి నారాయణరావు చింతామణి నాటకంలో అనేక పాత్రలు పోషించి ప్రేక్షకులతో నీరాజనాలందుకున్న ప్రముఖ రంగస్థల కళాకారులు మందల మురళి, చిన్న మాసు పల్లె వెంకటరమణ,బాల పెంచల య్య,జె.రాయుడులను ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీతలు స్పందిస్తూ కాళ్ళకూరి జయంతి సందర్భంగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారిచే సత్కారం అందుకోవడం సంతోషం అన్నారు ఇందులో ముందుగా కాళ్ల కూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

## మదనపల్లె కీర్తి ప్రతిష్టలు పెంచిన విద్యార్థిని శ్రావణి

### ఘనంగా సన్మానించిన ఎన్.మునిగోపాల్ కృష్ణ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పలితాలలో మదనపల్లెకు చెందిన శ్రావణి 600 మార్కులకుగాను 597 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యాకుసుమమని జర్నలిస్ట్ జానం శ్రీనివాసులు ముద్దుల బిడ్డ ప్రతిభకు గుర్తింపుగా ఏ.పి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మీలు బాలికను శాలువతో సన్మానించారు.అలాగే చదువులో రాణించడానికి ప్రోత్సహించిన విద్యార్థిని తండ్రి జర్నలిస్ట్ జానం శ్రీనివాసులును అభినందించారు. తల్లితండ్రుల సహకారం,ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే శ్రావణి 597 మార్కులు సాధించి,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.భవిష్యత్తులో శ్రావణి రాష్ట్ర,జాతీయ స్థాయితో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రొఫెసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ మరియు రిటైర్డ్ ప్రిన్సిపాల్ మునిరత్నమయ్య, శకుంతలమ్మ అభినందించారు.

## సంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: స్థానిక పులివెందులలోని డా: వైయస్ ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించడానికి వచ్చిన వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువు 'మానస–గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, నంది అవార్డ్ గ్రహీత' మానస నృత్య కళాక్షేత్రం ధర్మవరం వారి శిష్య బృందంచే శాస్త్రీయ మరియు వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కుర్చీ మడత పెట్టి, పల్సర్ బైక్ డిజే టిల్లు, బృందావనం నుంచి కృష్ణుడు ఒచ్చడే, సోకులాడి సిత్తమ్మి, సారంగా దరియ, గాంధారి, వాస్తనం టివో పోతానంటివో, పూలమ్మే పిల్లా తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నృత్య గురువు మానస, పరిపాలనా అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన జువారి రమణారెడ్డి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని వై కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని జువారి రమణారెడ్డి ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలోచేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పాలిటి సంక్షేమ పథకాల నిధి వైఎస్ఆర్సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతుకు ఆర్థిక సాయం అందించిన తెలుగుదేశం నాయకులు



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం రావులపల్లి గ్రామంలో గడ్డివామి కాలిపోవ డంతో నష్టపోయిన రైతు పోలు రామచంద్రారెడ్డికి తెలుగు దేశం నాయకులు 30 వేల రూపా యలు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ సంద ర్భంగా కాజీపేట మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రైతు ఎప్పుడు సంతోషంగా ఉండాలని రైతు సంతోషంగా ఉన్న ప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు గడ్డివామి కాలి పోయి ఆర్థికంగా ఇబ్బంది పడ్డ పోలు రామచంద్రారెడ్డికి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గంగవరం ఆదినారా యణ రెడ్డి (బాబు), దాసరి శ్రీనివాసులు, చాపాడుకు చెందిన సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో విజయజ్యోతి



కలసపాడు మేజర్ న్యూస్ : ఇంటింటి ప్రచారంలో భాగంగా పుల్లారెడ్డి పల్లెలో ఇంటింటి ప్రచారం లో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి ఎమ్మెల్యేగా విజయ జ్యోతి అనే నాకుఒక అవకాశం ఇవ్వాలని ఎంపీ అభ్యర్థిగా షర్మిలారెడ్డి కి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పింఛన్ 4000 రూపాయలు వికలాంగులకు 6000, ప్రతి మహిళ కు ప్రతినెల 8333 ఇస్తుందన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వీరారెడ్డి, ప్రసన్న కుమార్, రాజేష్ , చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వ సేవలు మరువలేనివి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని , గంగాయ పల్లె గ్రామానికి చెందిన ముట్టే పాములేటి కుమారుడు ముట్టే , చెన్నయ్య రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి అభివృద్ధికి సుమారు 50 వేల రూపాయలు విరాళం అందించినట్లు విచారణ గురువు రేవిడెంట్ ఫాదర్ ,కొత్తపల్లి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పూజ అనంతరం పి పి సి కమిటీ సభ్యు లు శాలువా తోను పూలమాలలతోనూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని దయవల్ల ఇంతవరకు నేను చేస్తున్న పనులలో దేవుడు నాకు అండగా ఉన్నందుకు కృతజ్ఞతగా ఈ చిన్న విరాళాన్ని అందించే అదృష్టాన్ని కల్పించినందుకు ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో, కమిటీ సభ్యులు, సగిలి, రాయప్ప, మార్కు, రాజన్న, సామేలు, రెడ్డిపల్లి ఉపదేశి, జార్జి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం: గోవిందరెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్ : అట్లూరు మండలం లోని కామసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న కామసముద్రం ,వరదరాజుపల్లె , అంబేద్కర్ నగర్, బీసీ కాలనీలలో ఆదివారం అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొన్నారు ఆయనకు బ్యాండు పూలమాలలతో భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు అనంతరం గడపగడప కు తిరిగి కరపత్రాలను పంచుతూ మహిళలు, విద్యార్థులు రైతులు తో మాట్లాడుతూ ఉన్న సందర్భంలో వారు ఏ విధంగా అయితే జగనన్న ప్రభు త్వంలో లబ్ధి పొందారో వారి ఆనందాన్ని మాటల్లో ఆయనకు తెలియజేశారు, అవ్వ తాతలు మా ఇంటి పెద్ద కొడుకు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు, రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి మంచి జరిగిందని పేద పిల్లలు ఉన్నత విద్యను చదువుకోవాలని రాష్ట్రంలో అన్ని గవర్నమెంట్ పాఠశాలలలో సిబిఎస్ సిలబస్ ప్రవేశపెట్టినటువంటి జగనన్నకు మీరంతా అండగా నిలవాలి ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఏ విధంగా సంక్షేమం పేద ప్రజలకు వద్దకు చేరిందో చూడాలని రాబోయే ఎలక్షన్లలో బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి డాక్టర్ సుధా పోటీ చేస్తున్నారని ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కడప వైసిపిఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలనీ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమం లో బాలముని రెడ్డి, మల్లికార్జునెడ్డి, అందూరి రామకృష్ణారెడ్డి, రాజవోలు సుబ్బారెడ్డి, మద్దిక ముని రెడ్డి,ఆర్వి సుబ్బారెడ్డి, ఆరవ శివారెడ్డి, అరవ వెంకటసుబ్బారెడ్డి, యల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రాచీన నరసింహ స్వామి పాదాల ఆలయా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలోని అతి ప్రాచీన నరసింహ స్వామి పాదాలు తిమ్మాయి పాలెం క్రాస్ రోడ్డుకు దగ్గరలో రాసూరుపల్లి రోశయ్య తోట సమీపాన ఉన్నవి నరసిం హ స్వామి కదిరి నుండి బయలు దేరి ఇక్కడ ఓ పాదం ఉంచి తరువాత పెంచలకోనకు వెళ్లా దని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నమ్మకము దాదాపు 200 సంవత్స రాల చరిత్ర ఈ పాదాలకు ఉందని ఆ పాదాలు ఒక గుట్ట పైన ఉండేవని వాటిని సమీప ప్రాంత గ్రామాల ప్రజలు పూజించు కుంటూ ఉండేవారు తరువాత రాశురుపల్లి రోశయ్య అనే అతను ఆ పాదాలకు చిన్న ఓ రేకులు షెడ్డును ఏర్పాటు చేసి పవిత్రంగా పూజించేవారు ఇటీవల ఆయన కీర్తిశేషులు అయ్యారు ఆయన కుమారుడు ఎలాగైనా దేవాలయాన్ని నిర్మించాలని సంకల్పించి దేవాలయ నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది చిట్వేలు మండలంలో బ్రాహ్మణోత్వంలో ఉత్తముడైన రాయ సిద్ధి సుబ్రహ్మణ్యం శర్మ ఆయన దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది చిట్వేలి ప్రాంతంలో ఆర్ఎంపీ డాక్టర్గా పనిచేస్తూ దైవ కార్యక్రమాలలో ఎలాగైనా అక్కడ గుడి నిర్మించాలని సంకల్పించి వెంకట సుబ్బయ్య గుడి నిర్మాణానికి కంకణం కట్టుకున్నాడు నిజంగా ప్రాచీన పురావస్తు దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరపైనా ఉంది ఆ చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు మరీ ముఖ్యంగా భాకరాపురం సంబంధిం చిన వారికి ఎంతో ప్రీతిపాత్రమైన దేవుడు గుడి కట్టకముందే పెంచల నరసింహ స్వామి తిరుణాల రోజున కొత్తపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు వ్యక్తులు వెంకటసుబ్బయ్య అతని స్నేహితులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు నిజంగా చాలా మంచి వాతావరణంలో ఏర్పాటు కాబోతున్న ఈ దేవాలయం అనేకమంది పెంచల నరసింహ స్వామి భక్తులకు తొలి గడపగా ప్రసిద్ధి అవు తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు వేలమంది పెంచలకోనకు తిరుణాల రోజున వెళుతూ ఉంటారు ఆ రోడ్డు మార్గాన వెలుస్తున్న ఈ దేవాలయం భక్తులకు కోరిన కోర్కెలను తీరుస్తాడని ఇంతకుముందు పిల్లల పరీక్షలు రాసేటప్పుడు తమ పెన్ను పేపర్ అక్కడ ఉంచి తీసుకువెళ్లి పరీక్షలు రాసేవారు ఆ పాదాలకు నమస్కరించి నిష్ఠగా వెళితే ఊరిన కొడుకులు తినడంతో పాటు సంతాన ప్రాప్తి కూడా కలుగు తుందని ప్రజలు చర్చించుకుంటూ ఉంటారు. ఆలయ నిర్మాణా నికి కంకణం కట్టుకున్న ధర్మకర్త వెంకటసుబ్బయ్య దాతలు ఎవరైనా దేవాలయానికి సహకరించండి విజ్ఞప్తి చేశారు.

# దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

## సమతా సైనిక్ దళ్ అభ్యర్థి సుబ్బనరసయ్య




రాజంపేట మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వంలో దళితులు మనసు వెతు కు గురయ్యారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని సమత సైనిక్ దళ్ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి, రైల్వేకోడూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి చౌడవరం సుబ్బనరసయ్య పేర్కొన్నారు. ఆదివారం మారుతి హెూటల్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దళితులు తన సోదరులని చెప్పుకొని ఎన్నికలలో విజయం సాధించిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దళితులను అన్ని విధాల అనగదొక్కా రని ఆరోపించారు. దళితులపై దాడులు చేయడం, 27 దళిత పథకాలు రద్దు చేయడం జగన్ రెడ్డికి దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియ జేస్తుందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయని., సమస్యలపై పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యా లయాలకు వెళితే దళితులకు న్యాయం జరగడం లేదని అన్నారు. వైసిపి ప్రభు త్వంలో సుమారు 27 మంది దళిత ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీలో దళితుల పక్షాన ప్రశ్నించిన దాఖలాలే లేవని ఆరోపిం చారు. అంబేద్కర్ ఆశ యాలు కలిగిన సమతా సైనిక్ దళ్ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థి చౌడవరం సుబ్బనర్సయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని చట్టసభలకు పంపితే దళితుల గొంతుకను చట్టసభల్లో గళమెత్తుతారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఆయనకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్య క్రమంలో సమతా సైనిక్దళ్ రాయలసీమ కోఆర్డి నేటర్ సి.గంగయ్య, అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లిఖార్జున, ఉపా ధ్యక్షులు జె. చిరంజీవి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిఎల్లయ్య, మల్లేష్, పరమేశ్వర్, మణికంఠ పాల్గొన్నారు.

# ఇండియా కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

రాజంపేట మేజర్ న్యూస్ : ఇండియా కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం ఇండియా కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ బషీద్, సిపిఐ శాసనసభ అభ్యర్థి బొకే విశ్వనాథ నాయక్లు ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశానికి గుజ్జుల ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటా యని, జిఎస్టి పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శిం చారు. మోదీ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ సామాన్యుల నెత్తిన కుంపటి పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి షేక్ బషీద్, సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి బొకే విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారాడని ఆరోపించారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా తమను ఆద రించి అధికారం కల్పిస్తే అణగారిన, సామాన్య, మధ్యతరగతి ప్రజల గొంతు కలై చట్టసభలలో గళం వినిపించి ప్రజల పక్షాన పోరాడుతామని తెలియ జేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లాబకష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం ఎస్ రాయుడు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, సిపిఎం నాయకులు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, గాలి చంద్ర, సిద్దిగల శ్రీనివాసులు, సుమిత్రమ్మ, జ్యోతిచిన్నయ్య, భాష పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన రాబోతుంది

సింహాద్రిపురం. మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన రాబోతోందని పులివెందుల టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీం ద్రనాథ్ రెడ్డి సోదరుడు మారెడ్డి జయభారత్ రెడ్డి, కడప జిల్లా బీజేపీ అధ్య క్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందుల నియో జక వర్గం సింహాద్రిపురం మండలంలోని అగ్రహారం, నిడేళ్ళ గ్రామల నందు వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపి కూటమి అఖండ మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమం లో సింహాద్రిపురం మండల టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




మదనపల్లె,మేజర్ న్యూస్ : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మదనపల్లి నేటి దినపత్రిక సూర్య పాత్రికేయుడు ఈశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం తన కుమారుడు నిషాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చిన్నారుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా చిన్నారులకు అల్పాహారం వడ్డించారు.ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది అయిన వాళ్లు ఉన్నప్పటికీ నిరాదరణకు గురవుతున్నారని, మరికొంతమంది తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు ఉన్నారన్నారు. అటువంటి వారిని అక్కున చేర్చుకొని చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ వారికి ఆశ్రయం కల్పించి ఆలనా, పాలనా చూస్తున్నారని కొనియాడారు.మానవసేవే మాధవసేవ అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని చైతన్య సర్వీస్ సొసైటీ సేవలు అందించడం పలువురికి ఆదర్శనీయమన్నారు. కవితా రాణి, జీ.వీ.ఎస్ బాబు, ఆనంద్ కృష్ణ చరణ్, గిరిజామ్మాల్ తదితరుల సేవలు వెలకట్టలేనివని కితాబునిచ్చారు. తన కుమారుడి జన్మదిన వేడుకలు చైతన్య ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.శుభకార్యాలకు వెచ్చించే ఖర్చులో కొంతమేర ఇటువంటి చిన్నారుల కడుపు నింపితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు రేవతి,తనూష,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్ : కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిని మదనపల్లి తాలూకా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి సీఐ శేఖర్ కథనం మేరకు.. మండలంలోని చీకలబైలు పంచాయతీ, బార్లపల్లి కు చెందిన రామస్వామి కొడుకు గారడి బాలాజీ(32), కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా 340 మద్యం ప్యాకెట్లు తీసుకువచ్చి, గ్రామస్తులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి, బాలాజీ ఇంట్లో అమ్మానికి సిద్ధంగా వున్న 340 మద్యం ప్యాకెట్లు సీజ్ చేసి, కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

## పిచ్చికుక్క వీరంగం..పలువురికి గాయాలు



నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :పిచ్చికుక్క వీరంగం సృష్టించి పలువురు గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం నిమ్మనపల్లి మండలంలో చోటు చేసుకుంది. రాచవేటివారిపల్లికి ఉదయం ఓ పిచ్చి కుక్క వచ్చింది. పల్లెలో కనిపించిన వారిని కనిపించి నట్లే కరిసి గాయపరిచింది. పశువులను సైతం వదల కుండా కరవడంతో ఊరి జనం బెంబే లెత్తి ఉరుకులు పరుగులు తీశారు. కాగా పిచ్చి కుక్క దాడిలో గ్రామంలోని శంకరప్ప(55), రాధాకృష్ణ (49), గాయపడ్డవారిలో ఉన్నారు.

# చెరువులో దూకి ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య



మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :చెరువుల దూకి ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. కురబలకోట మండలంలో జరిగిన విషాదకర ఘటనకు సంబంధించి పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్దమండెం మండలం, గుడిసివారి పల్లి కు చెందిన మోహన్ రెడ్డి కుమార్తె టి రుషిత(19) కురబల్ల కోట మండలంలోని అంగళ్లలోని బంధువులు ఇంట్లో ఉంటూ, స్థానిక బిట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువు కుంటుంది. శుక్రవారం కళాశాలలో ఫెస్టివల్ కు హాజరై ఆలస్యంగా ఇంటికి రావడంతో రుచితను కుటుంబీకులు మందలించారు. దీంతో మనస్థాపం చెందిన ఆమె శనివారం నాలుగు గంటలకు ఇంటి నుండి అలిగి వచ్చేసి అంగళ్లు మదనపల్లి రోడ్డులోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. పలుచోట్ల గాలించిన రుషిత ఆచూకీ లభించక పోవడంతో చేసేదిలేక కుటుంబీకులు రుషిత అదృశ్యంపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులకు ఆదివారం ఉదయం అంగళ్లు చెరువు నీటిలో శవమై తేలిన రుషిత మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి రుచిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నీటిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా అనంతరం, పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : వల్లూరు మండలం తోలుగంగనపల్లి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతి. చెందారు. మృతుడు ప్రొద్దుటూరు ఈశ్వర్ రెడ్డి నగర్‌కు చెందిన అరుణ్‌గా గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



కమలాపురం కొప్పూరివారిపల్లె కు చెందిన పలువు వైకాపా నుంచి టిడిపి అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కుప్పూరివారిపల్లె గ్రామం నుంచి కుప్పూరి రవీంద్రనాథ్ రెడ్డి, కోళ్ళ క్రిష్టారెడ్డి, బత్తల గంగాధర్, విశ్వనాథ్ రెడ్డి, కుప్పూరి క్రిష్టారెడ్డి, రాజ, గోవర్ధన్, సుబ్బరాయుడు, ఖాసీం మరికొందరు పార్టీలో చేరారు.

# ఎన్నికల్లో సేవలందించేందుకు ఎన్‌సిసి, ఎన్.ఎస్.ఎస్ ఎక్స్ సర్వీస్ మెన్‌లు ముందుకు రావాలి : ఎస్పీ




కడప క్రైం మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో సేవలందించేందుకు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్., ఎక్స్ సర్వీస్ మెన్ లు ముందుకురావాలని జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఎస్.పి పత్రికా ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్., ఎక్స్ సర్వీస్ మెన్ లు, రిటైర్డ్ పోలీస్ సిబ్బంది సేవలు అందించాలన్నారు. దేశ భద్రత విషయంలో సైనికుల సేవలు నిరుపమానమని, పోలింగ్ సజావుగా సాగేందుకు మీ వంతు సహకారం అందించాలని, ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయ్యే వారికి పోస్టల్ బ్యాలట్ సదుపాయాన్ని కలుగ చేస్తామని ఎస్.పి తెలిపారు. అలాగే 18 సం.లు నిండిన ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ యువతీ, యువకులు కూడా ప్రజాస్వామ్యం లో అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్.పి కోరారు. ఎన్నికలలో సేవలందించిన వారికి గౌరవ భృతి తో పాటు భోజనం, వసతి కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్.పి వివరించారు. అత్యుత్తమ సేవలందించిన వారికి ప్రోత్సాహకంగా జిల్లా కలెక్టర్, ఎస్.పి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్., ఎక్స్ సర్వీస్ మెన్ లు తమ తమ అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి (డిఎస్పీ) ని సంప్రదించాలని జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ సూచించారు.

## బొజ్జ రోశన్నను గెలిపించండి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని యల్లవపల్లె,ఎస్సీ కాలనీలలో, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా జగన్ దుర్మార్గపు పాలన, మరోమారు వైసిపి అధికారంలోకి రాకూడదు అనే దృఢనిశ్చయంతో పవన్ టిడిపితో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి అయిన బొజ్జరోశన్నను గెలిపించాలని అతని తమ్ముడు బొజ్జ చిన్నయ్య, డి.రమేస్, మాజీ ఎంపిటిసి ఎస్. రవి, మల్లికార్జున్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

### కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 668 ఫిర్యాదులకు 666 పరిష్కారం, రూ.3,88,77,445 ల నగదు, రూ.7,67,58,249 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 668 ఫిర్యాదులు అందగా.. 666 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 28-04-2024 (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 668 ఫిర్యాదులు అందగా.. 666 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 2 ప్రోగ్రెస్ లో ఉన్నాయన్నారు.